## చట్టం సాహితీ లోకం
95814 19999



### తెలుగు ఖ్యాతి

అమ్మ మాటలో దాగిన తీయని తేనె మూట
పిల్లల నవ్వుల్లో మ్రోగే మధురామృత పాట
పూల మకరందమై తోచే భాషామృత తోట
ప్రకృతి కాంతి వెదజల్లే తెలుగు వెలుగు బాట

నా మాతృభాష

నిశ్చలమైన సత్యము పలికే స్వచ్ఛత గని
అవధాన విద్యలలో వికసించే మేధో మణి
విజ్ఞాన రెక్కలు తొడిగే పరిజ్ఞాన చింతామణి
నిఖిల లోకము మెచ్చేటి అద్భుతమైన శ్రేణి

అమృత వాణి

నవరసాల నిధి రంగరించి అందించే సరళి
నిరంతరము ప్రవహించే ఆనందాల కేళి
జ్ఞాపక శక్తికి మైలురాయిగా నిలిచే మౌళి
తరింపజేసే మాతృభాష అమృత ధూళి

నా గళ మాధుర్య శ్వాస

నిత్యము నిలిచేటి అమూల్య పద్య రాశి
తెలుగు సాహితీ లోకాన వెలిగే పుణ్య కాశి
విశ్వ విఖ్యాతి గాంచిన అత్యున్నత వాశి
జ్ఞానోదయము కలిగించే సుందర అభిలాషి

పద పల్లవి

హృదయము హత్తుకునే వెలుగుల జ్యోతి
మట్టి సువాసనతో చాటేను గొప్ప ఖ్యాతి
తరతరాలకు అందించుదాం ఈ వైభవ రీతి
మాతృత్వం నిండిన మన తెలుగు ఖ్యాతి

జాతి నీతి


నా అనే అహంకారాన్ని గడపలో వదలాలి
మనమనే భావనతో మన భాషను కొలవాలి
పరభాషా వ్యామోహపు సంకెళ్లను తెంచాలి
తెలుగుభాష రాకపోవటం అపకీర్తిగా ఎంచాలి

అస్తిత్వ వికాసం
మాతృభాషను నిరసిస్తే కన్నతల్లిని వీడినట్లే
మానవత్వపు సమైక్యత మన లోన లేనట్లే
పరిరక్షణ లేకున్నచో బానిసత్వం వచ్చినట్లే
మనభాష అంతరిస్తే మన అస్తిత్వం గల్లంతే

రచన: బిటవరం శ్రీమన్నారాయణ,
ఎలుకుర్తి హవేలి,
వరంగల్.

చట్టం సాహితీ లోకం
95814 19999

### మమతలు పొదిగిన మాతృభాష



తల్లి ఒడిలో మొదలైన తొలి అక్షరం,
జీవితాన వెలిగే శాశ్వత సంతకం;
ముద్దు పలుకులు పలికే మౌన ధ్వని,
మనసుకు మార్గం చూపే జ్ఞానమణి.

జన్మనిచ్చేది జనని,
మనుగడను మహిమాన్విత మొనర్చేది మాతృభాష;
తల్లి చేయి పట్టుకొని నడకలు నేర్పితే,
భాష జీవన భావన మర్మం విప్పే క్రాంతి దర్శనం.

మాతృమూర్తి ప్రేమకు హద్దుల్లేవు,
మాతృభాష మాధుర్యానికి అవధుల్లేవు;
తల్లి పిలిచిన పిలుపులా ప్రతి అక్షరం,
జ్ఞాపకాలలో నిలిచే జీవనామృతం.

వేగాల వేటలో విలువలు చెదిరే వేళ,
మూలాలను కాపాడే మూలధనం భాష;
ఇల్లు దాటి ఊరు చేరిన అడుగులా,
భాషతో ప్రపంచం చేరే విశాల గమ్యం.

తేనెలో తీయదనమై, మదిలో మమతల వెలుగై తెలుగు.
మాటలో మాధుర్యం, అక్షరాలతో అర్చన;
దేశభాషలందు లెస్సైన తెలుగు,
మన గర్వం, మన గమనం.

మాట్లాడితే జీవిస్తుంది మాతృభాష,
రాస్తే తరాలకు దీపమై ప్రజ్వరిల్లుతుంది
పంచితే విశ్వ విపంచిగా వినిపిస్తుంది నాదం.
గౌరవిస్తే దరహాసమై ధరణి సంస్కృతి గంటలు మ్రోగిస్తుంది.

తల్లి ఋణం తీర్చలేము --- సేవతో నిలబెడదాం,
భాష ఋణం తీర్చలేము --- ప్రచారంతో పయనిద్దాం;
మన మాటల్లో, మన చేతల్లో
ప్రభంజనం సృష్టిద్దాం,
మాతృభాష స్థానం --- జీవన ప్రస్థానమై.

సూర్యుడు రోజూ వెలుగునిచ్చినట్లే,
మాతృభాష జీవితాన్ని దేదీప్య మానం చేస్తుంది;
తల్లి ఒడిలో మొదలైన అక్షరయాత్ర,
నిలవాలి తరాల తల రాతలు మార్చే శిలాశాసనమై.


మాతృమూర్తి మందహాసం మన బలం,
మాతృభాష స్వరం మన జీవనాడి;
మనిషిని మనిషిగా నిలబెట్టే మహద్భాష
మన వెలుగైన సజీవ తేటతెలుగు.

పి. నిర్మల రాజు,
9866332046
విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు,
విశాఖపట్నం



చట్టం సాహితీ లోకం
95814 19999

### జీవితం బంగారం



ఇల్లే బంగారం ---
అమ్మ మమకారపు ముద్దుల గూడు
నాన్న నడకల నిశ్శబ్ద నిబంధన
గోడలమధ్య కాదు హృదయాలమధ్య నిలిచిన సంపద.

వళ్ళే బంగారం ---
శ్రమ చిందిన చెమట చుక్కల్లో
కాలానికి ఎదురుగా నిలిచిన కాళ్లలో
వయసు ముద్రలు వేసినా విలువ తగ్గని జీవనరత్నం.

చూపులే బంగారం ---
మాటలకన్నా ముందే పలికే భావాలు
నిశ్శబ్దంలోనూ అర్థం చెప్పే కళ్ల భాష
ఒక్క చూపుతోనే వెయ్యి వాక్యాలు వెలిగించే వెలుగు.

పలుకులే బంగారం ---
పలకరింపులో పరిమళం
ఆశీర్వాదంలో అమృతం
గాయాన్ని మాన్పే మాట గుండెల్ని కట్టే గంధం.

దొరికిన బంగారం ---
అనుకోని వేళ అందిన స్నేహం
అవసరంలో దొరికిన చెయ్యి
అదృష్టమని పిలిచినా దైవం పంపిన వరం.

దొంగ బంగారం ---
మెరిసి మోసం చేసే ముఖాలు
బయట బంగారం... లోపల బూడిద
కనుల్ని మభ్యపెట్టినా మనసును కాల్చే నకిలీ కాంతి.

మనసే బంగారం ---
క్షమించే గుణం ఉన్నప్పుడు
పంచే ప్రేమ పొంగినప్పుడు
కలుషం తాకని హృదయం కాలానికీ తతీుగని ఖజానా.


అక్షరాలే బంగారం ---
అనుభవం అరిగించిన అక్షరాలు
ఆలోచనకు ఆకారం ఇచ్చిన పదాలు
కవితగా కరిగిన భావం తరతరాలకు మిగిలే ధనం.

బంగారం తూకంతో కాదు --- బంధంతో కొలవాలి
మెరుపుతో కాదు --- మనసు వెలుగుతో తేల్చాలి
ఎందుకంటే...మనిషే బంగారం
మనసుంటే... జీవితం బంగారం!

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం.

చట్టం సాహితీ లోకం
95814 19999

### గడ్డిపువ్వు



లలిత గీతం - 4
పల్లవి:
పూయించెను ఆమనే
ఈ గడ్డీ పువ్వునే
సుచరితను ఆపాదించెను
సుధను ఒలుక బోసెను

1వ చరణం:
మారుమూల వనంలో నను
గడ్డి పువ్వుగ సృష్టించినావే
చిలుక సీతా మనంలో అను
రాగ వీణను నినదించినావే


2వ చరణం:
ఏటి వాగూ కొండకోనా
పుడమి ఒడిలో ప్రసూతించినా నను
డెందమందే పొదుపుకొనును
నేను మరువని ఆమనే

3వ చరణం:
విరిని నేనని కృంగలేను
వనదేవి గుడిలో వెలుగలేదా
విధిని నే నిందించలేను
వసంత హసితమే నాది కాదా

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య (టెక్కలి)
శ్రీకాకుళం జిల్లా


చట్టం సాహితీ లోకం
95814 19999

### స్నాతకం



స్నాతకం అంటే వరుడి ఇంట్లో జరిగే ముఖ్యమైన వేడుక
హిందూ వివాహ వ్యవస్థలో ఈ పదం వాడుక
దోషాలకు ప్రాయశ్చిత్తంగా జరిపే వేడుక
శారీరక, మానసిక శుద్ధికోసం నిర్వహిస్తారు చక్కగా
పరిపూర్ణత్వాన్ని సాధించే అవకాశానికి నాంది
బాధ్యతాయుత జీవితానికి ముందు జరిగే నాటకీయత
స్వేచ్ఛా జీవితం నుండి కుటుంబం వైపు మళ్ళింత
పెళ్లి అనగానే ప్రతి ఒక్కరికి మనసులో తుళ్ళింత
సంసార జీవితంలోకి అడగిడే వాళ్ళమే మనమంతా
బాధ్యతాయుతంగా జీవించమని
చెప్పటానికే ఇదంతా
విశ్వవిద్యాలయాలలో చదువు పూర్తయ్యాక
పట్టా ఇచ్చి జరుపుతారు స్నాతకోత్సవం
చదువులో విజయం సాధించిన వారికి
అభినందనలు తెలియజేసే కార్యక్రమం
ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో చేసే
ముఖ్యమైన ఘట్టం

పేరు రవీంద్రబాబు అరవా
ఊరు హైదరాబాద్



చట్టం సాహితీ లోకం
95814 19999

### సైన్స్ ప్రశ్నకు అందని జవాబు మన శివాలయాల సంస్కృతి



ఈశ్వర సర్వ విద్యానాశీ ఈశ్వర సర్వభూతానాం లాగ

ఈ పవిత్రవేదభూమిలోశివుని అద్భుతాలు, మహత్యాలు అన్నిఇన్నికావు!ఎన్నోఎన్నెన్నో ఇవికథలు, కథనాలు, కల్పితాలు మూఢనమ్మకాలు కానేకావునిత్య ప్రత్యక్షసాక్ష్య సత్యాలు!
దీనికి సైన్సగ్గర జవాబులేదు!

మహానంది శివ క్షేత్రంలో శివుని లింగం క్రింద నుండి విపరీతమైన జల ప్రవాహం, కొన్ని వేల ఎకరాలకు భూమికి నీరు అందిస్తు,పంటలుపండు! ముందు గల కోనేరులోగుండు సూది పడిన కనబడుతుంది! దీనిలోనీరుశీతకాలంలోకూడా నీరు గోరువెచ్చగా ఉంటుంది.

ప్రకాశం జిల్లా పోన్నలూరు కాశీ విశ్వేశ్వర ఆలయం శివ లింగం క్రింద నుండి వచ్చు నీరు 14 గ్రామాలకుత్రాగునీరు
ఇచ్చట శివుడు జీవనాధారం!

ఆదిలాబాద్ జిల్లా శివాలయం శివలింగం నుండి బుగ్గ(ఊట) ఊరుతుంది.బుగ్గలింగేశ్వరుడ

కాళేశ్వరంలో నంది విగ్రహం ఉత్తరాణంలో ఉత్తర ముఖం గా, దక్షిణాయనంలో దక్షిణ ముఖంగా తిరుగుతుంది! ఇది ఎలా సాధ్యం! అలంపూర్ బాల బ్రహ్మేంద్ర స్వామి పై ఎన్ని ట్యాంకులు నీరు అభి షేకం చేసినా సరే, ఆ నీరు ఎక్కడికి పోతుందో తెలీదు!

పాలగల్లులో ఛాయా సోమే శ్వరాలయంలో సూర్యుడు ఏ కోణంలో తిరిగి నా ఆ లింగం పై నిరంతరం (చాయ) నీడ మారక స్థిరము గా ఉంటుంది.

కీసరగుట్ట శివాలయం వందల గొలది స్వయంభు లింగాలు బయట స్వయం స్థాపితం! వరంగల్ వేయి స్తంభాల గుడి నంది మీటితే సంగీతంమ్రోగు!
ద్రాక్షారామంలో శివలింగంపై ఉదయంసాయంకాలం,సూర్య కిరణాలు నేరుగా పడతాయి

భీమవరంలో శివలింగం పౌర్ణ మి నాడు తెల్లగా,అమావాస్య నాడు నల్లగా మారుతుంది!
కోటప్పకొండ పైకికాకులురావు
చేజర్ల కొపోతేశ్వరుడు ఎడమ రంధ్రంలోనీరుపోస్తేశవంవాసన కుడి రంధ్రం లో నీరు పోస్తే ఎటు పోతాయో తెలియదు!

భైరవకొండ ఎంత వరద వచ్చి నా గుడి లోకి నీరు రాదు! యాగంటి నంది రోజురోజు కి పెరుగుతుంది! శ్రీశైలంలో సదా భ్రమరముల శబ్దం!శ్రీకాళహస్తి లోవాయురూపలింగంశివుడు

అమర్నాథ్లో మంచు శివలింగం స్వయంగా ఏర్పడుట! ఒక అద్వితీయ అనుభవం! సైన్స్ ప్రశ్నిస్తుంది? శివుడు మాత్రం మౌన సమాధానం!
ఓం నమో నమః శివాయ

డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు, చోడవరం.

చట్టం సాహితీ లోకం
95814 19999

### మదన దర్పణం వృత్తములు



1.రామ రావణ సంగ్రామము
పావన చరితుండు జానకీప్రజుండు చక్కగా,

రావణుని వధించ లంకలో రథంబు నెక్కకన్,

పావరలను భూమిపైన స్థాపనంబు జేయుచున్,

యావహమును నిర్వహించెగా ననంత నెమ్మితో!!

2. శారద ప్రార్థన
శారదను తలంచి భక్తితో సమర్పణంబునే
కారముగ గణించి గోర రాగ భావ తాళముల్


ధారగ నిడు ప్రేమ తోడ మోదనంబు గల్లగా
భారతీc మనసార వేడెదన్ వరంబు నివ్వగన్!!

౹జానకీప్రజుడు = శ్రీరాముడు
పావర = పాదము
స్థాపనము చేయు = ఉంచు,పెట్టు
ఆవిహము = యుద్ధము
అనంత = అమ్మ, అంబ, పార్వతి, పరమాత్మ
నెమ్మి = సహాయము
శారద, భారతి = సరస్వతి
పావర = పాదము
కారము = పని
మోదనము = ఆనందము ౨

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై.

చట్టం సాహితీ లోకం
95814 19999

### రాజకీయ సాధనం



పురాణ గాధలపై ఆధారపడిన
నమ్మకాలకు, పౌరాణిక వ్యక్తులకు
దేవుళ్ళకు అనుగుణంగా
చరిత్ర వక్రీకరిస్తూ వాటినే
చారిత్రక వాస్తవాలుగా ప్రచారం
తారతమ్య భేదాలతో
మతాలన్నీ మూఢత్వాన్ని
అజ్ఞానాన్ని పెంచి పోషించేవి.

తర్కబద్ధతను, లౌకికవాదాన్ని కాకుండా
చట్టాన్ని అంగీకరించని సంస్థల
మద్దతుతో దేశవ్యాప్తంగా మతతత్వ
ఎజెండాను అమలు చేయడానికి
ప్రణాళికా బద్దంగా నిరంతర
ప్రయత్నాలు చేస్తున్నారు.

సామ్రాజ్యవాదులకు
వారియొక్క దళారీలైన
పరాధీన పాలకులకూ ‘ మతం ‘
తమ ఆధిపత్యాన్ని సైతం
నిలబెట్టుకునే రాజకీయ సాధనం.

ఈనాడు దేశంలో ఫాసిస్టు శక్తులు
వీర విహారం చేస్తున్నాయి
అఖండ భారత మహాకలల్లో
విహరించే మతోన్మాద సంఘాలు
సాంస్కృతిక పెత్తనం కోసం
ప్రశ్నించే గొంతుల్ని
అసమ్మతిని తెలిపే బుద్ధి జీవుల్ని
అనాగరికపు ఆచారాల్ని ఎదిరించే
హేతువాదుల్ని, పుక్కిటి పురాణాలు
ప్రజల చరిత్ర చరిత్రకారుల్ని వేధించి
ప్రాణాలు సైతం తీస్తున్నారు

వాస్తవం కంటే విశ్వాసం గొప్పదని
మనోభావాల పేరుతో నిరూపితమైన
సత్యాలను మంటగలిపే ఉన్మాదపు
చేష్టలకు తెగబడుతున్నారు.

ఇప్పటికైనా మేల్కొంద్దాం!
మనం ప్రత్యామ్నయ సంస్కృతిని
భావజాలాన్ని రూపొందించుకొని
ప్రత్యామ్నయ వ్యవస్థను నిర్మూలించాలి
భౌతికవాద భావ విప్లవాన్ని మరింత
శక్తివంతంగా మనం కొనసాగించాలి
భౌతికవాదులైన మనం ప్రత్యామ్నయ
సంస్కృతి నిర్మాణానికి పూనుకుందాం!

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

